శ్రీమతే నారాయణాయ నమః

జై శ్రీమన్నారాయణ!

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీమద్వేదమార్గ ప్రవర్తకాచార్య, ఉభయ వేదాంత ప్రవర్తక, శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య
**శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి**





# 70వ తిరునక్షత్ర మహోత్సవములు

# శ్రీరామ హృదయం

STATUE OF EQUALITY®

## శ్రీరాముని మదిలో నింపండి - శ్రీరాముని మదిలో చేరండి !





యో నిత్యమచ్యుత పదాంబుజ యుగ్మరుక్మ
వ్యామోహతస్తదితరాణి తృణాయ మేనే।
అస్మద్గురోర్భగవతోస్య దయైకసింధో:
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే॥

కాశ్యపాన్వయ సంజాతం
నారాయణ పదాశ్రితం !
శ్రీమన్నారాయణం వందే
యతీశ్వర శ్రియాజుషమ్ !!

ప్రియ భగవద్బంధువులారా!

అపర రామానుజులు, పద్మభూషణులు పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్రం నవంబర్ 8వ తేదీ దీపావళినాడు రానున్నది. శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామివారు మన జాతికి అందించిన ఆధ్యాత్మిక, సామాజిక సేవలు ఎన్నో చెప్పలేము. శ్రీశ్రీశ్రీ స్వామివారి సప్తతి సందర్భంగా రెండు మూడు కార్య క్రమాలను లోకక్షేమం కోసం నిర్వహించాలని పెద్దలు నిర్ణయించారు.

అందులో ఒకటి **" సత్సంగము "**.

మన మన ప్రాంతాలలో ప్రతిరోజూ సాయంత్రం 6.00 గంటలకు **శ్రీవిష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం** చేయాలి. ఆచార్యుల శ్రీసూక్తి వినాలి. ఇలా ఒక కార్యక్రమం.

**ఇది 29-07-2026 నుండి 26-10-2026 వరకు 90 రోజులు ఇంటింటా జరగాలని నిర్ణయం.**

ఇక రెండవది **" శ్రీరామ హృదయం "**.

యాంత్రికమైన ఈనాటి సమాజంలో మానవీయమైన విలువలను ప్రేమ, ఆప్యాయతలను వ్యక్తుల మధ్య పెంపొందించాలని, సఖ్యత, గౌరవం, స్నేహము కుటుంబాలలోను, సమాజంలోను పెంపొందించాలని కోరుకుంటూ వీటన్నిటికి ఆదర్శంగా ఉండే శ్రీరామచంద్రుణ్ణి మన హృదయంలో నింపుకుంటూ, ఆయన హృదయంలో మనందరం చేరి ఉండాలని ఆశిస్తూ చేసేది ఈ "శ్రీరామహృదయం" అనే కార్యక్రమము.

జై శ్రీమన్నారాయణ!

శ్రీమతే నారాయణాయ నమః

శ్రీమతే రామానుజాయ నమః

STATUE OF EQUALITY®

" రామమేవాను పశ్యన్తః నాభ్యహింసన్ పరస్పరం "

రామరాజ్యంలో అందరూ అందరిలో శ్రీరాముని చూచేవారట. అందుకే వారి మధ్య సంవాదమే తప్ప వివాదములు లేవు. అలాంటి హృదయం మన సమాజానికి ఏర్పడాలని "యతీంద్ర సప్తతి" సందర్భంగా శ్రీరామ హృదయం పల్లె పల్లెను, గడప గడపను తాకబోతుంది. " శ్రీరాముని మదిలో నింపండి – శ్రీరాముని మదిలో చేరండి ". అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ఆచరిద్దాం.

ఇంతకీ ఏమిటి ఈ **"శ్రీరామ హృదయం"** ?

జగదాచార్యులైన శ్రీశ్రీశ్రీ స్వామివారి ఆరాధ్య దైవం శ్రీ కోదండరామునికి 33 సంవత్సరాలుగా ఏకోత్తర సహస్ర కలశాభిషేకం జరుగుతోంది. ఆ అభిషేకంలో వినియోగించే మంత్రపూతమైన కలశాలే శ్రీరామ హృదయాలు. ఇవి మన గ్రామాలకు వస్తున్నాయి. కుల, మత, వర్గ భేదం లేకుండాప్రేమపూర్ణమైన సమాజాన్ని కోరుకునే ప్రతివ్యక్తీ మీ హృదయాలను ఆ కలశాల్లో నింపండి. శ్రీరామ నామంతో ఏరగలిగినన్ని బియ్యపు గింజలు వాటిలో సమర్పించండి. ఆ బియ్యంతో ప్రసాదాలు చేసి అందరికీ పంచాలి. **మీ హృదయాలు నిండిన ఆ కలశాలతో శ్రీశ్రీశ్రీ స్వామివారు నవంబర్13వ తేదీన శ్రీకోదండ రామునికి అభిషేకాన్ని సమర్పిస్తారు.**

ఇలా మనందరం మదిలో నింపుకున్న శ్రీరాముడికి మనందరి హృదయాలను సమర్పిద్దాం. 33వ సహస్ర ఘటాభిషేకాన్ని లోక క్షేమం కోసం, మనందరి క్షేమం కోసం అద్భుతంగా జరిపిద్దాం.

ప్రతి గ్రామంలో ఓ శ్రీరామ హృదయ సమితి కనీసం 10మందితో ఏర్పడాలి. వారు ఒక కలశంతో ఇంటింటినీ పలకరించాలి. వారందరి ప్రేమ హృదయాలను సేకరించాలి. శ్రీరామనగరానికి **నవంబరు 11వ** తేదీనాటికి ఆ కలశాలను చేర్చాలి. గ్రామ సమితులన్నీ మండల సమితిగ, మండల సమితులు జిల్లా సమితిగ ఏర్పడి, ఈ కార్యక్రమాన్ని అందంగ, హుందాగా ప్రతివ్యక్తినీ రామ మందిరంగా మారుస్తూ శ్రీరామనగరం చేరాలి. **మరి ఆలస్యమెందుకు? బయలుదేరుదాం!**

భగవద్బంధువులైన మిమ్మల్ని అందరినీ మన వికాస తరంగిణి, శ్రీ వైష్ణవ సంఘ సభ్యులు, భజన, కోలాట బృందాలు, ఇలా ఎన్నో ఆధ్యాత్మిక సంస్థలు సాదరంగా ఆహ్వానిస్తున్నాయి. వేంచేయండి.

వివరాలకు సంప్రదించండి. ఫోన్ నంబర్ –